## మార్గదర్శనం నోట్ - ఇన్వెస్టర్లకు ఎక్స్చేంజ్(ల)లో ట్రేడింగ్ కోసం చేయవలసినవి మరియు చేయకూడనివి

| మీరు ట్రేడింగ్ ప్రారంభించడానికి ముందు | |
|---|---|
| 1. | మీరు SEBI రిజిస్టర్డు మధ్యవర్తులతో మరియు వారి ద్వారా మాత్రమే లావాదేవీలు జరపండి. స్టాక్ ఎక్స్చేంజిల వెబ్ సైట్ www.exchange.com మరియు SEBI వెబ్ సైట్ www.sebi.gov.in ల్లో లభించే జాబితా నుంచి మీరు వాళ్ళ SEBI రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నంబరు చెక్ చేయవచ్చు. |
| 2. | మీరు KYC ఫారంని తప్పకుండా నింపాలి మరియు KYC ఫారంలోని ఖాళీ విభాగాలను కొట్టేయాలి. |
| 3. | మీరు తప్పనిసరి డాక్యుమెంట్లు అన్నిటినీ అంటే స్టాక్ బ్రోకర్ హక్కులు మరియు బాధ్యతలు, రిస్కు వెల్లడింపు పత్రం, పాలసీ మరియు ప్రక్రియ డాక్యుమెంటు, తప్పకుండా చదవాలి. |
| 4. | మీరు మరియు స్టాక్ బ్రోకర్ అంగీకరించిన ఏవైనా స్వచ్ఛంద క్లాజులను మీరు తప్పకుండా చదవాలి, అర్థంచేసుకోవాలి మరియు సంతకం చేయాలి. మీరు మరియు స్టాక్ బ్రోకర్ అంగీకరించిన క్లాజులను మీ సమ్మతి లేకుండా మార్చడం కుదరదు. |
| 5. | ట్రేడింగ్ కి మీకు బ్రోకర్ విధించిన కవరేజి, కమిషన్లు, ఫీజు మరియు ఇతర ఛారచజీలు మరియు SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ లు నిర్దేశించిన సంబంధిత ప్రొవిజన్లను/మార్గదర్శకాల గురించి స్పష్టమైన ఐడియా పొందండి. |
| 6. | మీరు అమలుపరిచిన డాక్యుమెంట్ల కాపీని స్టాక్ బ్రోకర్ నుంచి ఉచితంగా పొందండి. |
| 7. | ఒకవేళ మీరు స్టాక్ బ్రోకర్ పేరుతో పవర్ ఆఫ్ అటార్నీ (POA) ఇవ్వాలనుకుంటే, మీ బ్యాంకు మరియు డీమ్యాట్ అకౌంట్ ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వండి, ఈ విషయంలో దయచేసి SEBI/ ఎక్స్చేంజ్ లు జారీచేసిన మార్గదర్శకాలు చదవండి. |
| **లావాదేవీలు మరియు పరిష్కారాలు** | |
| 8. | మీరు రాతపూర్వకంగా ప్రత్యేకంగా అధీకృతం ఇస్తే ఎలక్ట్రానిక్ కాంట్రాక్టు నోట్స్ (ECN)లను స్టాక్ బ్రోకర్ జారీచేస్తారు. ఇందుకోసం మీరు స్టాక్ బ్రోకర్ కి మీ ఈమెయిల్ ఐడి ఇవ్వాలి. మీకు కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ECNని ఎంచుకోకండి. |
| 9. | మీ ఇంటర్నెట్ ట్రేడింగ్ అకౌంట్ పాస్వర్డ్ ని ఎవ్వరికీ ఇవ్వకండి. |
| 10. | స్టాక్ బ్రోకర్ కి నగదు రూపంలో డబ్బు ఏమీ చెల్లించకండి. |
| 11. | డబ్బు చెల్లింపులను స్టాక్ బ్రోకర్ పేరుతో అకౌంట్ పేయీ చెక్కు రూపంలో చేయండి. మీరు స్టాక్ బ్రోకర్ కి డబ్బు చెల్లించినట్లుగా/సెక్యూరిటిలను డిపాజిట్ చేసినట్లుగా తప్పకుండా డాక్యుమెంటరీ రునువులు ఉంచుకోండి. తేది, స్క్రిప్, పరిమాణం, ఇలా చెల్లించిన డబ్బు లేదా డిపాజిట్ చేసిన సెక్యూరిటిలు ఏ బ్యాంకు పేరుతో మరియు ఏ బ్యాంకు/డిమ్యాట్ అకౌంట్ నుండో తెలియజేయాలి. |
| 12. | స్టాక్ ఎక్స్చేంజిల వెబ్సైట్ ల్లో ట్రేడింగ్ ని వెరిఫై చేసుకునే సదుపాయం లభిస్తుందని గమనించండి, కాంట్రాక్టు నోట్ లో తెలియజేసిన విధంగా ట్రేడింగ్ వివరాలను వెరిఫై చేసుకోవచ్చు. కాంట్రాక్టు నోట్ లో తెలియజేసిన వివరాలతో వెబ్సైట్లోని ట్రేడ్ వివరాలు సరిపోలకపోతే, సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ ని సంప్రదించవచ్చు. |
| 13. | రన్నింగ్ అకౌంట్ నిర్వహణ కోసం మీరు నిర్దిష్టమైన అధీకృతం ఇస్తే, ఫండ్స్ చెల్లింపు లేదా సెక్యూరిటిల డెలివరి (ఏదయితే అది), ఎక్స్చేంజ్ నుంచి పేఅవుట్ అందినప్పటి నుంచి ఒక పని దినం లోపల మీకు చేయబడవు. కాబట్టి, ఈ కింది షరతులకు లోబడి రన్నింగ్ అకౌంట్ ని స్టాక్ బ్రోకర్ నిర్వహించాలి:<br>a) మీరు ఇచ్చిన అధీకృతంలో తేదీ వేయాలి, మీరు మాత్రమే సంతకం చేయాలి మరియు ఏ సమయంలోనైనా మీరు ఎత్తేసుకునే క్లాజు ఉండాలి.<br>b) ఫండ్స్ లేదా సెక్యూరిటిల వాస్తవ పరిష్కారాన్ని స్టాక్ బ్రోకర్, మీ ప్రాధాన్యతను బట్టి క్యాలెండర్ త్రైమాసికంలో లేదా నెలలో కనీసం ఒకసారి చేయాలి. అకౌంట్ ని పరిష్కరించేటప్పుడు, ఫండ్స్ కోసం క్లయింట్ లెడ్జర్ నుంచి ఎక్స్ ట్రాక్ట్ ఉన్న 'అకౌంట్ల స్టేట్మెంట్' మరియు ఫండ్స్, సెక్యూరిటిల రిసెప్ట్ లు/డెలివరిలు అన్నిటినీ వెల్లడించే సెక్యూరిటిల రిజిస్టరు నుంచి ఎక్స్ ట్రాక్ట్ ని స్టాక్ బ్రోకర్ మీకు పంపుతారు. ఫండ్స్ మరియు సెక్యూరిటిల రిటెన్షన్ ని మరియు తనఖా పెట్టిన ఏవైనా షేర్ల వివరాలను |

కూడా స్టేట్మెంట్ వివరిస్తుంది.

c) పరిష్కారం తేదీన, తనకు రావలసిన మొత్తాల కింద అవసరమైన సెక్యూరిటిలను/ఫండ్స్ ని స్టాక్ బ్రోకర్ అట్టిపెట్టుకోవచ్చు మరియు ఎక్స్ఛేంజ్ లు తెలియజేసిన పద్ధతిలో లెక్కించబడి, తదుపరి 5 ట్రేడింగ్ దినాలకు డెరివేటివ్ మార్జిన్ బాధ్యతలను నెరవేర్చేందుకు అవసరమవుతాయని భావించిన ఫండ్స్ ని కూడా అట్టిపెట్టుకోవచ్చు. నగదు మార్కెట్ లావాదేవీలకు సంబంధించి, పరిష్కార తేదీ నాటికి మారియు మరుసటి రోజు వ్యాపారానికి క్లయింట్ ల నుంచి బకాయివున్న ఫండ్స్ మరియు సెక్యూరిటిల పే-ఇన్ ఆబ్లిగేషన్ మొత్తాన్ని స్టాక్ బ్రోకర్ అట్టిపెట్టుకోవచ్చు, నగదు మార్కెట్లో ఇలాంటి పరిష్కారం తేదీ నాటికి అమలుచేసిన లావాదేవీల విలువ మేరకు ఫండ్స్/సెక్యూరిటిలను/మార్జిన్ ని అతను అట్టిపెట్టుకోవచ్చు.

d) అకౌంట్ స్టేట్మెంట్ లేదా చేసిన పరిష్కారం నుంచి ఏదైనా వివాదం తలెత్తితే, ఫండ్స్/సెక్యూరిటిస్ లేదా స్టేట్మెంట్, ఏదయితే అది, అందిన తేదీ నుంచి ప్రాధాన్యంగా 7 (ఏడు) పని దినాల లోపల రాతపూర్వకంగా స్టాతక్ బ్రోకర్ దృష్టికి తీసుకురావలెను. ఒకవేళ వివాదం తలెత్తితే, ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ దృష్టికి తీసుకెళ్ళండి.

14. రన్నింగ్ అకౌంట్ నిర్వహణను మీరు ఎంచుకోకపోతే మరియు ఎక్స్ఛేంజిల నుంచి డబ్బు అందిన మరుసటి పని దినం నాడు ఫండ్స్/సెక్యూరిటిల డబ్బు అందకపోతే, దయచేసి ఈ విషయాన్ని స్టాక్ బ్రోకర్ దృష్టికి తీసుకెళ్ళండి. ఒకవేళ వివాదం తలెత్తితే, ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ కి ఫిర్యాదు చేయండి.

15. స్టాక్స్ ఎక్స్ఛేంజిల నుంచి, ట్రేడింగ్ రోజు ముగింపులో ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా ట్రేడ్ ధృవీకరణ ఎలర్ట్ లు/లావాదేవీల వివరాలు పొందాలంటే, దయచేసి స్టాక్ బ్రోకర్ వద్ద మీ మొబైల్ నంబరు మరియు ఈమెయిల్ ఐడి రిజిస్టరు చేసుకోండి.

**ఒకవేళ ట్రేడింగ్ సభ్యత్వం ఆగిపోతే**

16. ఒకవేళ స్టాక్ బ్రోకర్ తన సభ్యత్వాన్ని సరెండర్ చేస్తే, సభ్యత్వం నుంచి బహిష్కరిస్తే లేదా డిఫాల్టర్ గా ప్రకటిస్తే, ఇన్వెస్టర్ల నుంచి, స్టాక్ ఎక్స్ఛేంజ్ ల్లో 'ట్రేడింగ్ సిస్టమ్ పై అమలుచేసిన లావాదేవీలు'కు మాత్రమే సంబంధించిన క్లెయిమ్ లను ఆహ్వానిస్తూ స్టాక్ ఎక్స్ఛేంజ్ లు బహిరంగ నోటీసు ఇస్తారు. నిర్ణీత కాలం లోగా మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్లతో సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ లకు మీరు క్లెయిమ్ దాఖలు చేయాలి.

17. మీరు స్టాక్ బ్రోకర్ వద్ద డిపాజిట్ చేసే డబ్బుకు మరియు/లేదా సెక్యూరిటిలకు కల్పించిన రక్షణను, ప్రత్యేకించి స్టాక్ బ్రోకర్ డిఫాల్ట్ అయితే లేదా ఇన్సాల్వెన్సీ లేదా దివాళా తీస్తే మరియు ఇలాంటి డబ్బును మరియు/లేదా సెక్యూరిటిలను మీరు రికవర్ చేసుకునే పరిధి మేరకు, ట్రేడింగ్ అమలుజరిగిన సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క బైలాస్ మరియు నియమాలు మరియు ఎప్పటికప్పుడు అములులో ఉండే ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ ఫండ్ స్కీమ్ చే పరిపాలించబడతాయని మీరు తెలుసుకోవాలి.

**వివాదాలు/ఫిర్యాదులు**

18. మధ్యవర్తిత్వ ప్రొసీడింగ్స్, బ్రోకర్ల పై జరిమానా చర్య మరియు స్టాక్ బ్రోకర్లపై ఇన్వెస్టర్లు చేసే ఫిర్యాదుల వివరాలు సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్ సైట్లో ప్రదర్శించబడతాయని దయచేసి గమనించండి.

19. సంబంధిత స్టాక్ బ్రోకర్/సబ్-బ్రోకర్ కనుక మీ ఇష్యూని/సమస్యను/ఫిర్యాదును పరిష్కరించకపోతే, మీరు ఈ విషయాన్ని సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ దృష్టికి తీసుకెళ్ళాలి. మీ ఫిర్యాదు పరిష్కారం పట్ల మీరు సంతృప్తిచెందకపోతే మీరు ఈ విషయాన్ని SEBI దృష్టికి తీసుకెళ్ళాలి.

20. ఫిర్యాదులను రిజిస్టర్ చేసేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని/అనువర్తన అధికారి యొక్క ఈమెయిల్ ఐడిని సృష్టించడం స్టాక్ బ్రోకర్లు/సబ్-బ్రోకర్లందరికీ SEBI తప్పనిసరి చేసిందనే విషయం గమనించండి.